# వేదాలు! వేదాలు! వేదాలు! వేదాలు!
# ఏం చెప్పాయి వేదాలు?

**1.**రుగ్వేదం **2.**యజుర్వేదం **3.**సామ వేదం **4.**అథర్వ వేదం

**ఏం చెప్పాయి వేదాలు? - మహా ఆటవిక అజ్ఞానాల్ని!**
బ్రహ్మ పలికితే, రుషులు అందుకున్న అజ్ఞానాల్ని!
లేని దేవతల పేర్ల ముందు సాగిలపడే అజ్ఞానాల్ని!
బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర, వర్ణాల భేదాల్ని!
దేవతల్ని విశ్వసించని నాస్తికుల్ని నరకాలనీ,
వారిని నిలువునా తగలబెట్టాలనీ చేసే బోధనల్ని!
స్త్రీలు, పుత్రులనే కనాలి! పుత్రులనే! పది మంది పుత్రుల్ని!
బలి పడే జంతువు ఆనందంతో మెడ అప్పగిస్తుంది!
పవిత్ర జ్ఞానాలు ఒకటా, రెండా? వందలు, వేలు, లక్షలు!
**ఈ అంధత్వాల్ని ఇంకా ఇంకా నెత్తిన పెట్టుకోవాలా?**



పరిచయం: **రంగనాయకమ్మ**

ఆధార అనువాద గ్రంధాల
రచయితలు:
**1.** బంకుపల్లె మల్లయ్య శాస్త్రి
**2.** ఎస్.బి. రఘునాథాచార్యులు
**3.** రామవరపు కృష్ణమూర్తి శాస్త్రి
**4.** విద్వాన్ విశ్వం, **5.** దాశరథి రంగాచార్య, **6.** రాల్ఫ్ గ్రిఫిత్

వేదాలు! వేదాలు! వేదాలు! వేదాలు!

**ఏం చెప్పాయి వేదాలు?**

పేజీలు : **216**
[ రాయల్ సైజులో,
హార్డు బౌండుతో ]

**ధర : 80 రూ.లు**

రాసిన కాలం:
**2016 జూన్ నించీ**
**2016 అగస్టు వరకూ**

కంపోజింగ్ & పేజ్ మేకప్:
**ఎం. శారద**

వెనక అట్ట మీద బొమ్మ:
**చింతాడ అప్పలరాజు**

వేద విద్యార్థుల ఫొటోలు:
**ఇంటర్నెట్**

పుస్తకంగా:
**1** వ ముద్రణ: 2016 సెప్టెంబర్

ముద్రణ:
**చరితా ఇంప్రెషన్స్**
1-19-1126/బి
ఆజామాబాదు ఇండస్ట్రియల్ ఏరియా,
హైదరాబాదు - 500 020
(ఫోన్: 040-27678411)

బైండింగ్:
**వై.వి.రెడ్డి బైండింగ్ వర్క్స్**
మూసారాంబాగ్, హైదరాబాదు - 36
(ఫోన్: 040-65162429)

ప్రతులకు:
**అరుణా పబ్లిషింగ్ హౌస్**
ఏలూరు రోడ్డు
విజయవాడ - 520 002
(ఫోన్: 0866 - 2431181 / సెల్: 9440630378)

**రంగనాయకమ్మ అడ్రసు:**
76, లేక్-సైడ్ కాలనీ
(దుర్గం చెరువు దగ్గర)
జూబ్లీ హిల్స్ పోస్టు
హైదరాబాదు - 500 033

# విషయ సూచిక

* ముందు మాట - 5

* వేదాల పరిచయానికి
నేను ఆధారంగా తీసుకున్న
తెలుగు అనువాద కర్తలు - 8

* కొన్ని గమనికలు! - 9

* వేదాల్ని కొంచెం చూస్తారా? - 11

వేదాలు 4

1. రుగ్వేదం .......... 13
2. యజుర్వేదం..... 82
3. సామ వేదం ...... 102
4. అధర్వ వేదం ... 128
5. నాలుగు వేదాలూ చూసీ, చదివీ ఈ ప్రశ్న!
మంత్రాలతో చింతకాయలు రాల్చి చూపిస్తారా?
చెట్లు ఎక్కకుండా కాయలు ఏరుకుందాం! - 155
   1. వేదాలు ఏం చెప్పాయి? - 155
   2. వేదాల్లో ప్రకృతి జ్ఞానం? - 156
   3. వేదాలు చెప్పే పెద్ద అబద్ధం! - 157

4. వేదాల్లో ప్రాచీన సమాజం? - 158
5. వేదాలు పుట్టిన కాలం? - 159
6. ఆ ప్రాచీనతే, ఈ నవీనత! - 161
7. ఆడ పిల్లలు పుట్టని సమాజం! - 161
8. వేద భాష అర్థం కాదు! - 164
9. సాయణుడి భాష్యం! - 164
10. బ్రహ్మ, స్త్రీయా-పురుషుడా? - 167
11. మత భాష, ఘోర భాష! - 167
12. మత భాష మోసకారి భాష! - 169
13. మంత్రాల మోసాలు! - 170
14. ఒక వేద పండితుడు! - 171
15. (1) బ్రాహ్మణములూ,
(2) అరణ్యకములూ,
(3) ఉపనిషత్తులూ! - 172

6. వేద భక్తుల వాద భేదాలు! - 175
7. వేదాల గురించి కొన్ని విశేషాలు - 182
8. ప్రార్థనల బండారం! - 191
9. బ్రహ్మకి గడ్డం ఉంటుందా? నల్లదా, తెల్లదా? - 192
10. చివరి మాట: ఎక్కాల పుస్తకం అంత! - 198

* ఈ పరిచయం రాసేటప్పుడు
నేను చదివిన కొన్ని పుస్తకాలు - 205 *

# వేదాల్ని కొంచెం చూస్తారా?

* వేదాల్లో "యజ్ఞాల" మాట చూడ గానే, "జంతువుల్ని బలులు ఇస్తారు కాబోలు! అవి చదవాలి కాబోలు" అని ఆందోళన కలి గింది. అలాంటివి కనపడ్డాయి గానీ, ఎక్కు వగా కాదు.

జంతువుల్ని బలి ఇచ్చేటప్పుడు, అవి చాలా ఆనందంగా, "దేవత్వాన్ని పొందు తున్నాం. దైవ మార్గంలో స్వర్గానికి వెళ్తున్నాం" అని సంతోషంగా మెడని నరికించుకుంటా యట! అప్పుడు, ఆ జంతువు వల్ల, ఆ యజ్ఞం చేయించిన గృహస్తు డికి వెంటనే ధనమూ, తర్వాత పుణ్య లోకమూ లభిస్తా యట! బలి పడే పశువు ప్రాణాలు రివ్వున లేచిపోయి స్వర్గానికి పోయి దేవతల్ని కలు స్తాయి. ఆ బలి పడ్డ జంతువు, తన మాంసాన్ని, ఆ దేవతలందరికీ భక్తితో ప్రసా దంగా అందిస్తుంది.

దేవతలకి మాంసాహారం! యజ్ఞం చేయించిన వాడికి ధనం! జంతువుకి నరక హింసతో మరణం!

* "రుగ్వేదం"లో, చివర్లో, "చాతుర్వ ర్ణాల" మాట వుంది. బ్రహ్మ మొహం నించి బ్రాహ్మణులు పుట్టారనీ, పాదాల నించీ శూద్రులు పుట్టారనీ, అంత వివరాలతో వుంది. ఇలా వుంటే, "వేదాల్లో వర్ణాలు లేవు" అంటారేం?

* స్త్రీలు పుత్రుల్నే కనాలి. "నారీ! పుత్రుణ్ణి కను! మరొక సారి పుత్రుణ్ణి కను! పుత్రుల్ని కంటూ ఉత్తమ సతివి కా!" - మరి, తర్వాత కాలంలో పుత్రుల్ని కనడానికి కొత్త "నారి" ఎప్పుడు పుట్టాలో చెప్పరు.

* "స్త్రీల బుద్ధి కొంచెముది."

* బిడ్డల్ని కనని స్త్రీ, తన పాపాల వల్ల వంధ్యురాలు అవుతుంది. మంత్రాల వల్లే ఆమె తర్వాత గర్భవతి అవుతుంది.

* సోమ రసం, ఒక మద్యం. అది గాఢమైన మత్తు కలిగిస్తుంది. గంతు లేయి స్తుంది. సోమమా! కారుము! కారుము! కారుము!

* "పురుషుడు, స్త్రీ రహస్య భాగాన్ని సుఖ పెడతాడు." - తను సుఖపడతాడు అనే మాట వుండదు! అన్నిటికీ కర్త, పురు షుడు! లోకం అంతా పురుషుడిది! పురు షుడి సేవకే స్త్రీలు! ఒక్క స్త్రీ కాదు; స్త్రీలు!

* ఏకత్రుడూ, ద్విత్రుడూ, త్రితుడూ - అనే ముగ్గురు రుషులు, అడవి మార్గాన పోతూ వుండగా, మొదటి ఇద్దరు రుషులూ, మూడో వాణ్ణి, ఒక పాడు బావిలోకి తోసేసి నూతికి బండి చక్రాలు అడ్డం పెట్టేసి పోతారు. ఆ పోయిన ఇద్దరు రుషులూ, గొప్ప రుషులే! ఇక, బావిలో పడి వున్న మూడో గొప్ప రుషి, తన దురదృష్టానికి విచారిస్తూ వుంటాడు. ఆ విచారం ఎందు కంటే, "ధనం సంపాదించలేకపోతు న్నానే! స్త్రీ సుఖం అనుభవించలేకపోతు న్నానే" అని! పాడు బావిలో పడి, చావుకి సిద్ధంగా వున్న వాడి విచారాలు అవీ! మాన వుడు, మానవ సహజ లక్షణాలన్నీ వదిలేసి అసహజ ఆలోచనల రుషి అయిపోతే, ఆ "రుషి" అనే మానవుడి మతి, అలాగే ఆలో చిస్తుందని అర్థం చేసుకోవచ్చు. ఆ త్రితుడు, దేవతల్ని తల్చుకుంటాడు కదా? బృహస్పతి వచ్చి బావిలో వాణ్ణి పైకి తీస్తాడు. అలా బయట పడ్డ రుషి, స్త్రీ సుఖాన్ని వెతుక్కుంటూ పోతాడేమో! అంత వరకూ ఆ కవిత లేదు.

* శత్రువులు! శత్రువులు! శత్రువులు! -

శత్రువులు ఎవరంటే, ఆవుల మందల్ని తోలుకు పోయే వాళ్ళే కాదు; యజ్ఞాల్ని వ్యతిరేకించే వాళ్ళూ, దేవతల్ని తిరస్కరించే వాళ్ళూ కూడా శత్రువులే. వాళ్ళు మాయా వాదులు! వాళ్ళు కూడా ఘోర శత్రువులే! ముఖ్యంగా, మాయావాదుల్ని కాలే కర్రలతో కుళ్ళబొడవాలి. రంపంతో నరికినట్టు, కుక్కలతో పీకించాలి. అయితే, మాయా వాదులు ఎలా అనుకోవాలి? భక్తుల దగ్గిర వుండే కుక్కలు కూడా మాయావాదులకు శత్రువులే కదా?

* అక్కడక్కడా, రుషులకు నాస్తికుల మీద వుండే క్రోధం కనపడుతూ వుంటుంది. ఆ క్రోధంతో పాటు, ఆ నాడు కూడా యజ్ఞాల్నీ, ఇంద్రుణ్ణీ వ్యతిరేకించే మాయా వాదులు వున్నారనే సంతోష వార్తలు కూడా కనపడుతూ వుంటాయి.

* వేదాలు, చక్కని శృంగార విషయాలు చెప్పాయి - అని, వేదాల మీద పొగడ్తలు వుంటాయి. కానీ, కుక్కల శృంగారం లాంటి బట్టబయలు శృంగార వర్ణనలు అయితే చాలా చోట కనపడతాయి. లోపలికి వెళ్ళి చదవాలి.

* వేదాలు చెప్పే కాలంలో, రైళ్ళు వున్నాయి, విమానాలు వున్నాయి, ఆపరేషన్లు వున్నాయి, అన్ని సైన్సులూ వున్నాయి - అని కొందరు చెప్పడం వింటున్నాము. అవి వున్నాయేమో కవిత్వాల్లో చూడండి! అయితే, ఒరిజినల్లో వున్న ప్రతీ కవితనీ ఈ పుస్తకంలో చూపించలేదు. అన్నీ చూసిన వాళ్ళకి కల్పనలు చాలా కనపడతాయి. "వందల మంది ఎక్కే రథం" అనే మాటలు కన పడతాయి. అదే నిజం "రైలు" అయి పోతుంది! ఒక జంతువుని నరికి, దాని శిరస్సుని ఇంకో దానికి అంటించే కల్పన, గొప్ప ఆపరేషను అవుతుంది. కల్పనా సాహిత్యంలో, కల్పనలే వుంటాయి. కల్పనల్ని ఆ నాటి మనుషుల ఆశలుగా అర్థం చేసుకోవాలి. ఆ నాడే రైళ్ళూ విమానాలూ వుంటే, అవి అలాగే ఎందుకు సాగలేదు? మధ్య కాలంలో అవన్నీ కనపడకుండా ఎందుకు పోయాయి? ఆ నాడే అంతంత పరిశ్రమలు వుంటే, అదే ఆధునిక పరిశ్రమ అవుతుంది. ఆ కాలం బానిసల విధానం గానే కనపడుతోందేం?

ఇన్ని మాటలు అనవసరం. లోపలికి తొంగి చూడండి! లోపలికి అడుగు వెయ్యండి! చదవడం మొదలు పెట్టండి!

వేదాల గురించి, "ఇలా వుంటాయి, అలా వుంటాయి" అని వ్యాసాలు రాస్తే, వాటి వల్ల, చదివినవాళ్ళకి నమ్మకం కలగదు. వేద గ్రంథాల్లో వున్న సాహిత్యాన్నే, ఆ కవితలని చూస్తేనే, పాఠకులకు నిజం తెలుస్తుంది. అందుకే, వేద కవిత్వాల్ని చూపించడమే పెట్టుకున్నాను. అలా అని, మొత్తం వందల, వేల కవిత్వాల్ని ఇవ్వలేను. వేద ధోరణిని తెలిపే వాటినే చూపిస్తాను. వేద కవిత్వాలు ఎలా వున్నాయో, వాటి వల్ల తెలుసుకోగలిగేదీ, నేర్చుకోగలిగేదీ, ఏమి వున్నాయో, మీరే చదివి చూడండి!

**ఒక గమనిక: పలకల బ్రాకెట్లలో వున్న వాక్యాలు, ఎక్కడ వున్నవి అయినా, అవి నేను రాసినవి. గుండ్రని బ్రాకెట్లలో వున్న మాటలు, అనువాద కవులు రాసినవి.**

*

# 1. ఋగ్వేదం

ఆధార గ్రంథ రచయితలు:

**1. ఎస్.వి.రఘునాధాచార్యులు**

**2. బంకుపల్లె మల్లయ్య శాస్త్రి**

**3. దాశరథి రంగాచార్య**

## 1వ సూక్తం: ఋక్కులు 9.

[ఇందులో, 9 కవితలు ఉన్నాయి. ఇవి, 2 వరుసల చిన్న కవితలుగా ఉంటాయి. ఈ కవితలతో, ఈ వేదం చెప్పే సాహిత్యం మొదలవుతుంది.]

**1.** ఓం అగ్నిమీళే పురోహితం యజ్ఞస్య దేవమృత్విజమ్ । హోతారం రత్నదాతమమ్.

[సంస్కృతంలో వున్న ఈ చిన్న కవితని, "ఋక్కు" అనీ, "మంత్రం" అనీ, "స్తోత్రం" అనీ, అంటారు. "ఋక్కు" అంటే, ప్రశంస, ప్రకాశం - అన్నారు. "వేద" అంటే, "జ్ఞానం." ఈ 9 ఋక్కులలో, మొదటి రెండింటికి మాత్రమే ప్రతి పదార్థాలు కూడా చూపిస్తాను. తాత్పర్యాలు అయితే, అన్ని ఋక్కులకూ ఉంటాయి. ఈ మొదటి సూక్తంలో, ముగ్గురు పండితులు ఇచ్చిన తాత్పర్యాలు చూపిస్తాను. ప్రతీ సూక్తంలోనూ ఇలా జరగదు.]

**1వ ఋక్కుకి, రఘునాధాచార్యులు పండితులు ఇచ్చిన ప్రతిపదార్థములు:**

పురోహితం = అనాది నుండి నిఖిల ప్రాణులకు అనుకూలుడును, యజ్ఞస్య = జ్యోతిష్టోమాది యజ్ఞములకు, ఋత్విజం = అధ్వర్యుడు, హోత, ఉద్గాతయను ఋత్విజులయందు నియామకుడుగ నుండుటచే ఋత్విజుడను ప్రసిద్ధి కల వాడును, హోతారం = హోత యనబడు వాడును. రత్నధాతమం = నిరవధికానం దుడును, లేక ధనాఢ్యుడును, దేవం = ప్రకాశించువాడు, క్రీడించువాడును, లేక స్తుతింపదగినవాడును అగు, అగ్నిం = పూజ్యులందరిలో ప్రథముడై, లేక సర్వోత్త ముడై, లేక ప్రథమ ప్రవర్తకుడై అగ్ని యనబడు విష్ణువును, ఈళే(డే)=స్తుతించు చున్నాను.

**తాత్పర్యం:** "అనాది నుండియు నిఖిల జీవ కోటికి అనుకూలుడై, జ్యోతిష్టోమాది యజ్ఞములకు అధ్వర్యుడూ మొదలగు ఋత్విక్కులలో నియామకుడుగ నుండు టచే ఋత్విజుడై, హోత యందు అత్యంత సన్నిహితుడగుటచే హోత యన బడుచు, నిరతిశయానందుడగుచు, లేక ధనాఢ్యుడగుచు, ప్రకాశించుచు, క్రీడిం చుచు, లేక స్తుతింపబడుచు, పూజ్యులలో సర్వ ప్రథముడై, సర్వోత్తముడై, ప్రథమ

ప్రవర్తకుడై అగ్ని యనబడు విష్ణువును స్తుతించుచున్నాను."

[ఈ 1వ నంబరు రుక్కులో వున్న సంస్కృత పదాల్లో, ఎక్కడైనా "విష్ణువు" అనే పదం ఉందేమో చూడండి! - ఎక్కడా లేదు. అక్కడ వున్నది 'అగ్ని' మాత్రమే. ఈ తెలుగు అనువాదకుడైన పండితుడు రఘునాధాచార్యులు గారు, "విష్ణువు" పదాన్ని కొత్తగా తెచ్చి, ప్రతిపదార్థాలలోనూ, తాత్పర్యంలోనూ కూడా పెట్టారు. సంస్కృత కవితలో వున్న "అగ్ని"ని కూడా ఆ కవిత రాసిన కవి, ఒక దేవత గానే భావించాడు. అందుకే, 'అగ్ని'ని స్తుతించడం! అయితే, ఈ కవితల అర్థాలు చెప్పిన రఘునాధాచార్యులు గారు, కవితల్లో కనపడే అగ్నీ, వాయువూ, వరుణుడూ, ఇంద్రుడూ వంటి ప్రతీ దేవతనీ, విష్ణు రూపులు గానే, విష్ణువే ఆ రూపాలతో వున్నట్టుగా భావిస్తూ, 'విష్ణువు'నే తెచ్చి పెడతారు. రఘు గారి ప్రకారం, విష్ణువే అసలైన పెద్ద దేవుడు! ఇతర దేవతలందరూ, ప్రకృతి శక్తులన్నీ, విష్ణువు రూపాలే. ఆయన తాత్పర్యాలన్నీ అలాగే సాగుతాయి. 'విష్ణువు' అనే దేవుడు ఎటువంటి లక్షణములు కలవాడో వర్ణించడమే, ఈ రుక్కులో వున్న సారాంశం. విష్ణువు, చాలా ధనం వున్న ధనాఢ్యుడు కూడా! వేద పాఠశాలల్లో చదివే 10, 12 యేళ్ళ చిన్న పిల్లలు ఈ వేదాలు చదవడం అంటే, ఈ సంస్కృత రుక్కుల్ని కంఠతా పట్టడమే! దేవుడు ఎటువంటి శక్తులతో, లక్షణాలతో వుంటాడో, ఆ పదాలన్నీ వల్లించడమే ఆ విద్య!]

మల్లయ్య శాస్త్రి గారి అనువాదంలో, ప్రతిపదార్థాలు ఉండవు. తాత్పర్యమే ఉంటుంది. రుక్కు 1కి, **మల్లయ్య గారి తాత్పర్యం:** "పురోహితుని వలె యజ్ఞమును నడిపించు వాడును, యజ్ఞమునకు దేవతలను పిలుచుకొని వచ్చువాడును, ఋత్విజుడై యజ్ఞమును సాధించు వాడును, రత్నములను ధరించువాడును నగు అగ్ని దేవుని స్తుతించుచున్నాను." - [అగ్ని దేవుడు రత్నములు ధరిస్తాడని, సంస్కృత కవిత లోనే వుంది. ప్రతీ దేవతా, రత్నాల నగలు ధరించాలి! మల్లయ్య గారి తాత్పర్యంలో అగ్నే ఉన్నాడు గానీ, విష్ణువు లేడు.]

**ఈ 1వ రుక్కుకి, "ఇండియా డివైన్. ఆర్గ్" తాత్పర్యం:** "అగ్ని, యజ్ఞమునకు పురోహితుడు. అగ్ని, దేవతల రుత్విజుడు. అగ్ని, హోత అగును. అగ్ని, సమస్త సంపదల ప్రదాత. అటువంటి అగ్నిని అర్చింతుము."

[రఘు గారి తాత్పర్యంలో, "విష్ణువు" కనపడ్డాడు. 2వ, 3వ పండితుల తాత్పర్యాల్లో సారాంశం దాదాపు ఒకటే అయినా, వివరాలు ఒకే రకంగా లేవు. రుక్కులో వివరాలు ఒకే రకంగా లేవంటే, రుక్కులో పదాల్ని పండితులు అర్థం చేసుకున్న విధానం, ఒకే రకంగా లేదన్నమాట! ఇక, 10, 12 యేళ్ళ పిల్లలు ఎలా అర్థం చేసుకుంటారు?]

# 2. యజుర్వేదం

ఆధార గ్రంథ రచయితలు:

**1. రామవరపు కృష్ణమూర్తి శాస్త్రి**

**2. దాశరథి రంగాచార్య**

**ఇది,** 2వ వేదం. దీనిలో వున్న సంస్కృత కవితలకు ప్రారంభంలో తెలుగులో తాత్పర్యాలు రాసినవారు రామవరపు కృష్ణమూర్తి శాస్త్రి. ఈ కృష్ణమూర్తిగారి పుస్తకానికి సంపాదకత్వం, మల్లయ్య శాస్త్రి. మల్లయ్యగారు తను రాసిన "పీఠిక"లో, ఈ వేదం గురించి కొన్ని వివరాలు ఇచ్చారు. "యజ - అంటే, దేవతలను ఆరాధించుట. యాగమును నెరవేర్చునది, యజుర్వేదము" అని, ఈ వేదం పేరుకి అర్థాన్ని చెప్పారు. [యాగాలు చెయ్యడం, రుగ్వేదంలో కూడా ప్రతీ రుక్కులోనూ కనపడ్డాయి.] ఈ వేదం, "కృష్ణ యజుర్వేదం" అనీ, "శుక్ల యజుర్వేదం" అనీ, రెండు భాగాలుగా వుంటుందన్నారు. కానీ, ఈ వేదంలో, కృష్ణమూర్తిగారి అనువాదం, కొంత భాగమే తెలుగులోకి వచ్చింది గానీ, పూర్తిగా తెలుగులోకి రాలేదు.

ఈ వేదంలో కూడా సంస్కృత కవితలు వుంటాయి. ఇవి "రుక్కుల" లాగ, ఒకటిన్నర వరుసల కవితలు కావు. ఇవి, 4, 5 వరసలుగా వుంటాయి. ఈ కవితల పేర్లు రుక్కులు కావు. వీటి పేర్లు, "అనువాకములు." "అనువాకం" తర్వాత "పంచాశత్తు" అనే పేరుతో కూడా వేరే భాగాలు వుంటాయి. [వేద సాహిత్యంగా కనపడే ఏ భాగం అయినా సంస్కృతంలోనే వుండడం వల్ల, అది "కవిత"గా వుందో, "వచనం"గా వుందో, మనకు అర్థం కాదు. ఆ 2 రకాల భాగాలనీ అనువాదకులు, తెలుగులో, వచనంగానే అనువాదం చేశారు కాబట్టి, అవి అన్నీ, మనకు వచనాలుగానే కనపడతాయి. సంస్కృతంలో వున్నప్పుడు ఏది కవిత్వమో, ఏది వచనమో, మనం అర్థం చేసుకోలేము.] వేదాల కవిత్వాలకు వుండే భాగాలకు "ప్రపాఠకం" అనే కొత్త పేరు ఒకటి వస్తుంది ఇందులో. ఒక అనువాద కర్త "అష్టకం" అన్న భాగాన్ని, ఇంకో అనువాద కర్త "కాండం" అనడం వుంది. ఈ భాగాల పేర్లని అర్థం చేసుకోవడం, ఎంత అసాధ్యం అంటే అంత అసాధ్యం.

"రుక్కులు" అనేవి "మంత్రాలు" అయినట్టే, ఈ వేదంలో కవితలన్నీ కూడా మంత్రాలే. పూజలు జరిగేటప్పుడు పూజారులు చదివే మంత్రాలన్నీ, ఈ కవితలే!

5 వరసల "అనువాక" కవిత్వానికి తెలుగులో ఇచ్చే తాత్పర్యం కొన్నిటికి,

15, 20 వరసల దాకా కూడా వుంటుంది. వాటిలో 1, 2 వరసల్ని చూస్తే, ఆ మంత్రాల ధోరణి తెలిసిపోతుంది. ఈ తాత్పర్యాల్ని అతి క్లుప్తంగానే ఇస్తాను. "ప్రపాఠకం" అనే మాటని నేను "పాఠం" అంటున్నాను.

# మొదటి పాఠం

**1** వ అనువాకానికి తాత్పర్యం:

[ఈ వేదంలో "సూక్తం" అనే మాట లేదు.]

"ఓ మోదుగు కొమ్మా! రసము కొరకు నిన్ను నరుకుచున్నాను. ఓ దూడలారా! గడ్డిని తినుటకు అరణ్యములకు వెళ్ళండి! సాయంత్రము యజ మాని ఇంటికి తిరిగి రండి! ఓ ఆవులారా! దేవేంద్రునకు పెరుగు భాగమును వృద్ధి చేయుడు! మిమ్ము దొంగ అపహరించక పోవు గాక! రుద్రుడను క్రూర దేవుని ఆయుధము మిమ్ము విడుచుగాక! ఓ మోదుగు కొమ్మా! యజమాని గోవులను రక్షింపుము. ["యజమాని" అంటే, "యజ్ఞం చేయించేవాడు" అని! ఈ యజ మానికి సేవకులు కూడా వుంటారు. ఆ రకంగా కూడా ఆ మనిషి "యజమాని" అవుతాడు. కానీ, ఈ వేదాల్లో "యజ మాని"కి అర్థం, యజ్ఞ యాగాలు చేయించే వాడు అనేదే.]

**2.** "గుర్రము యొక్క పక్కటెముకా! నీవు, యజ్ఞము కొరకు, ధన రూప సాధన మగుచున్నావు. (ఇచ్చట, 'ధనము'నకు ఘోషత్ అని పేరు.) నీ ఆయుధము, కోయుటకు సాధనము. ఓ దర్భ (గడ్డి) రాజా! అనేక కొమ్మలతో మొలవవలెను."

**3.** "ఓ పాత్రలారా! మీరు దైవ కర్మల కొరకు పరిశుద్ధులు కండు! ఓ పాల కడవా! నీవు అంత రిక్షము వంటి దానవు. ఓ పాలా! సోమముతో నిన్ను తోడు పెట్టుచున్నాను."

**4.** "ఓ చేతులారా! దేవతల కర్మల కొరకు శుభ్రము కండు! ఓ చేటా! ఓ అగ్ని! శత్రువులను నాశనము చేయుము. ఓ బండీ! నీవు దేవతలకు సంబంధివి!"

**5.** "ఓ జలములారా! వేగముగా నడచు మీరు, యజ్ఞమును పూర్తి నొందించుడు! మీ యజమానునికి స్వర్గమును పొందించుడు."

['అనువాకాల' తర్వాత అక్కడక్కడా "పంచా శత్తులు" వుంటాయి. కానీ, నేను వాటిని ఇవ్వడం లేదు. అనువాకాలనే క్లుప్తంగా చూపిస్తాను. ఇక్కడ మాత్రం ఒక "పంచాశత్తు"ని క్లుప్తంగా చూపిస్తాను!]

**5 వ పంచాశత్తు:** "ఓ రోలూ! ఓ రోకలీ! ఓ రాయీ! ఓ చేటా! ఓ బియ్యమా! ఉంగరము హస్తము నందు గల సూర్యుడు మిమ్ము రక్షించు గాక!" - [సూర్యుడి చేతికి వుంగరం! రోళ్ళనీ, రోకళ్ళనీ, కనిపెట్టిన కాలంలో గానీ, అంతకు ముందే గానీ, ఉంగరాల్ని కూడా కనిపెట్టి వుంటారు! ఇక పంచాశత్తులు లేవు. తర్వాత వచ్చే నంబర్లు అనువాకాలవే.]

**6.** "ఓ శయ్యా! నువ్వు పై లోకమును ధరించుదానవు." [భూమి కంటే పైన వుంటావు - అని కాబోలు]

**7.** "ఓ కపాలమా! నీవు దృఢమగు దానవు. భూమిని దృఢముగా చేయుము."

**8.** "ఓ పురోడాశా=రొట్టెముక్కా! నీవు పెద్ద దానివిగా విస్తీర్ణము కమ్ము!"

**9.** "ఓ యజ్ఞ ఖడ్గమా! నీవు వేయి వేల శత్రువులను నశింప చేయుగలదానవు. ఓ దేవా! మా శత్రువులను నూరు పాశములచే అత్యంత దూర దేశమున బంధించుము. ఆ

# 3. సామ వేదం

ఆధార గ్రంథ రచయిత:

**బంకుపల్లె మల్లయ్యా శాస్త్రి**

**"సామన్"** అంటే, "పాట" అన్నారు. ఇది, "పాటల వేదం" అని. కానీ, ఈ వేదంలో, దేవతలందరూ సోమ రసం తాగడమే అనేక కవితల్లో వుంటుంది. అందుకే ఈ వేదానికి, "సామ వేదం" పేరు గాక, "సోమ వేదం" పేరు అయితే, సరిగ్గా సరిపోతుంది.

"వేద సాహిత్యం" అంటే, వేదంలో వున్న కవితలే. కవితల్ని చూస్తే చాలు! ఆ కవితలతో వుండే చాప్టర్ల పేర్లు, ఒక వేదంలో వున్నట్టు ఒక వేదంలో వుండవు. ఈ వేదంలో కవితలతో వున్న చాప్టరు పేరుగా, "కాండం" అనే పేరు కూడా బైల్దేరింది. అయినా, ఈ వేదంలో, నేను ప్రధానంగా కవితల నంబర్లనే తీసుకుంటు న్నాను. ఈ కవితలకి ప్రత్యేకమైన పేర్లు లేవు. ఈ కవితల్లో కొన్ని ఒకటిన్నర వరసలతో చిన్నవిగానూ, కొన్ని ఇంకా పెద్దవిగానూ వుంటాయి. నేను, కవితల నంబర్లనే చూపిస్తున్నాను గానీ, చాప్టర్ల నంబర్లని ఇవ్వడం లేదు. కవితల్ని ఇవ్వడంలో, చాలా చోట్ల కొన్నిటిని వదిలివేస్తున్నాను. మొదటి వేదంలోనూ, 2 వ వేదంలోనూ చూసిన విషయాలకీ, ఈ 3 వ వేదంలో చూడబోయే విషయాలకీ, ఏమైనా తేడాలు వున్నాయో లేవో, గమనించండి! దేవతల్ని ప్రార్థించడం దేని కోసం జరుగుతుందో చూడండి!

## కవితల్ని విసుగు లేకుండా చదవండి!

ఈ వేదంలో, కవితలకు వరస నంబర్లు అనువాద కర్త ఇచ్చినవే. కవితలూ, వాటి తాత్పర్యాలూ, ఇలా ప్రారంభమవుతాయి:

**1.** "అగ్నఆయాహివీతయే గృణానో హవ్య దాతయే । ని హోతా సత్సి బర్హిషి ॥"

"ఓ యగ్నీ! నీవు మా చేత స్తుతింప బడుచు పురోడాశాది హవిస్సుల భక్షించుట కును, దేవతలకు హవిస్సుల నందిచ్చుట కును, రమ్ము॥ (వచ్చి, దేవతలను) బిలుచు వాడవై పరిచిన దర్భల మీదను గూరు చుండుము!"

**2.** "ఓ యగ్నీ! సర్వ యాగములకును హోమమును జరిపించువాడవు; లేక యాగార్హులయిన దేవతల నందరిని

బిలుచుకొని వచ్చువాడవు నగు నీవు, యజమానుని విషయమయి రుత్విజుల చేత నిలువబడితివి, లేక ఇంద్రాది దేవతలచేత నిలువబడితివి. అని యర్థము."

**3.** "దేవతలకు దూతగ నుండు వాడును, దేవతలను పిలుచుకొని వచ్చు వాడును, సమస్తము ఎరిగినవాడును, సకల ధనములకు చోటు అయిన వాడును, అగు అగ్నిని సేవించుచున్నాను. ఈ యజ్ఞము నడిపించువాడవు, మంచి జ్ఞానము కల వాడవు అగు అగ్నీ, నిన్ను సేవించు చున్నాను." [ఇప్పటి వరకూ అసలు "యజ్ఞం" అంటే ఏమిటో, అది ఎలా జరుగుతుందో, ఎక్కడా వివరాలు లేవు.]

**4.** "ధనమును తనకు కోరుచున్న అగ్ని, మాచే చేయబడిన స్తుతి మంత్రముల చేత స్తుతింపబడుచూ, లోక కంటకులైన రాక్షసులను, లేక చీకట్లను, మిక్కిలిగా నశింప జేయుగాక!" [సంస్కృత స్తుతి మంత్రాల్లో వున్న పదాలకు ఖచ్చితంగా ఏ అర్థాలు వస్తాయో ఈ పండితులకు కూడా తెలియనప్పుడు వేరు వేరు అర్థాలు ఇస్తారు. "రాక్షసులను, లేదా చీకట్లను" అనడం అంటే, "ఇదే స్పష్టమైన అర్థం" అని ఒకే అర్థాన్ని నిర్ణయించలేక. ఇలాంటివి, అనేక చోట్ల వుంటాయి.]

**5.** "మాకు అత్యంత ప్రియుడవు, అతిథి వలె పూజింపదగిన వాడవు, స్నేహితుని వలె ప్రీతిని కలిగించువాడవు, ధనముతో నిండియున్న రథము వలె ధనముతో నిండియున్న వాడవు, అగు అగ్నీ! నిన్ను నేను (ఉశసన రుషిని) స్తుతించు చున్నాను." [అగ్నిని స్తుతించే ఆ రుషే ఈ కవిత రాసిన రుషి - అని అర్థమా? ఈ రుషి, కవితకి తన పేరు పెట్టుకున్నట్టా?]

**6.** "అగ్నీ! అనేకులైన శత్రువుల నుండి పలు రకములైన ధనములతో, మమ్ము రక్షించు!" ["ధనం" అన్నప్పుడు ప్రతీదీ డబ్బు కాకపోవచ్చు. ఆవుల మంద, ఒక ధనం. గుర్రాలు, ఒక ధనం. సేవకులు, ఒక ధనం, నివాసాలు, ఒక ధనం. ఆయుధాలు, ఒక ధనం. ధనం కూడా, ఒక ధనం. "అవన్నీ మాకు కలిగించు!" అని అగ్నిని అడగడం!]

["రుగ్వేదంలో 'అగ్ని' అని వున్న పిలుపు, సామ వేదంలో 'అగ్నే' అని పాఠ భేదము కలదు" - అని 5 వ మంత్రం తర్వాత ఒక వాక్యం వుంది. కానీ, ఇక్కడ కూడా 'అగ్నీ' అనే పిలుపే వుంటున్నది.]

**7.** "అగ్నీ! నా స్తుతులను వినుము! ఇతరుల స్తుతులను కూడా వినుము! మా స్తుతులతో నీవు వృద్ధి నొందుము!"

[8 వ కవితని ఇవ్వడంలేదు. అంతా పాత పాటే! తర్వాత, ఇలాగే కొన్నిటిని వదిలేస్తాను.]

**9.** "అగ్నీ! జమ్మి, రావీ కట్టెలను రాపాడించినప్పుడు అగ్ని పుడుతుంది" అనే మాటల్ని బ్రాకెట్లలో చెప్పి, "అగ్నీ! నీవు పుష్కర వర్ణములో పుట్టావు" అనే దాన్ని, అసలు మంత్రంగా చెప్పారు.

[10 వ మంత్రాన్ని కూడా ఇవ్వడం లేదు. ఈ 10 మంత్రాలు అయిన తర్వాత మొదటి ఖండము (కాండం) ముగిసింది.] ఖండం నంబరు మారినా, కవితలకు వరుస నంబర్లే సాగుతాయి.

**11.** "అగ్నీ! నీ కొరకు మానవులు నమస్కారములు చేయుచున్నారు. శత్రువులను నశింపచేయుము." [ఈ వేదాల కవులకు, కవిత్వాలు రాసెయ్యాలనే కీర్తి పిచ్చి పట్టింది. "అగ్నీ! నీకు నమస్కారం! నన్ను రక్షించు!" అంటే చాలు, ఇదో కవిత

# 4. అథర్వ వేదం

ఆధార గ్రంథ రచయితలు:

**1. దాశరథి రంగాచార్య**

**2. విద్వాన్ విశ్వం**

**భృగు** మహర్షి శిష్యుడు అథర్వుడు. ఈ అథర్వుడికి 20 మంది కొడుకులు! పెళ్ళాలు ఎందరో, ఆ లెక్క లేదు. అథర్వుడి ద్వారా ప్రారంభమైంది, ఈ అథర్వ వేదం. ఈ వేదాన్ని, "అథర్వణ వేదం" అని కూడా అంటారు. ఈ అథర్వుడు, పురోహితుడూ, మాంత్రికుడూ కూడా. ("ఏన్షియంట్ ప్రీస్ట్ అండ్ సార్సరర్). "మైకేల్ విడ్జెర్" అనే సంస్కృత పండితుడు ఇచ్చిన అర్థాలు అవి.

ఈ వేదంలో, 20 కాండలు. 760 సూక్తాలు. 5,987 మంత్రాలు.

తపస్సు చేస్తున్న బ్రహ్మ శరీరం నుంచి [బ్రహ్మ కూడా తపస్సే! ఎవరి దర్శనం కోసం?] అథర్వుడూ, అంగీరసులూ, జన్మించారని భక్తులు నమ్ముతారు. అంటే, అథర్వుడికి తల్లి లేదు! బ్రహ్మ శరీరానికే పుట్టాడు! ఇటువంటి మహత్యాలతో నిండి వుండేవే మత గాథలు! మత గ్రంథాలు! మత వేదాలు!

ఈ మత గాథల్ని, భక్తులందరూ ఒకే రకంగా చెప్పరు. "వేదాల్ని ఫలానా ఫలానా రుషులు చెప్పారు" అని కొందరు చెపితే, "కాదు, బ్రహ్మ చెపుతోంటే, రుషులు విన్నారు" అని కొందరు చెపుతారు.

ఆ కొందరిలో మనం కూడా వున్నామో లేదో, వుంటే ఏ కొందరిలో వున్నామో, మనం మనకు తోచినట్టుగా అనుకోవచ్చు.

ఈ 4 వ వేదం, మిగతా 3 వేదాల కన్నా గొప్పది అనీ; ఇది, మానవ జీవితాల్లో వుండే సమస్యల్ని చర్చించిందనీ, ఇదనీ, అదనీ, దీనికి పేరు! ఈ వేదం, సమస్యల్ని చర్చించేది ఎలాగంటే, మంత్రాలతో! ఒక మంత్రం వేసేస్తే, ఒక కష్టం పోతుంది! ఇంత తేలికైన మార్గం వుందంటే, ఇది గొప్పదే కదా? ఉత్త గొప్పా? గొప్పల్లో గొప్ప!

ఈ వేదానికి, **రంగాచార్య** అనువాదాలు, 2 ప్రతులుగా వున్నాయి. (1) మొదటి కాండం నించీ, 3 వ కాండం వరకూ మాత్రమే అనువాదం సాగి ఆగింది. (2) ఇది, మళ్ళీ మొదటి కాండం నించి మొదలుపెట్టి, చివరి వరకూ సాగింది.

నేను, ఈ రంగాచార్య తాత్పర్యాల్ని తీసుకున్నప్పుడు, మొదట, 1 వ ప్రతిలో తాత్పర్యాలతో మొదలుపెట్టాను. అవి, 3 వ కాండంలో ఆగిపోయాక, ఆయన చేసిన 2 వ ప్రతిని తీసుకున్నాను. అందులో, మొదటి నించీ కాదు. 4 వ కాండం

నించే మొదలుపెట్టి, 8 వ కాండం వరకే తీసుకున్నాను.

ఈ తీసుకోవడాలు, మొత్తం వందల - వేల కవితల్ని తీసుకోవడం కాదు. ప్రతీ దాన్నీ చదివి చూసి, పాఠకులు చూడవలసినవి ఏవి వుంటాయో వాటినే! అసలు, "వేదాలు" అంటే, వాటి బోధనల్ని అర్థం చేసుకోవడానికి ఏ కవితల్ని ప్రధానంగా చూడాలో వాటిని!

రంగాచార్య తాత్పర్యాల్ని 2 వ పత్రం నించీ కూడా తీసుకోవడం ఒక చోట ఆపేసిన తర్వాత, విద్వాన్ విశ్వం గారి తాత్పర్యాలు, ఈ అధర్వ వేదానికే, చూశాను. విద్వాన్ విశ్వం, ఈ అధర్వ వేదానికి మొదటి కాండ నించీ 12 వ కాండ వరకూ మాత్రమే అనువాదం చేశారు. అయితే, రంగాచార్య గారి అనువాదాన్ని 8 వ కాండ వరకే తీసుకున్నాను కాబట్టి, విశ్వం గారి నించి, 9 వ కాండతో ప్రారంభించాలి అనుకుంటే, విశ్వం గారు చేసిన 9 వ, 10 వ కాండల అనువాదాలు దొరకలేదు. విశ్వం గారి అనువాదంలోనే, 11 వ, 12 వ కాండల అనువాదాలకు సంబంధించిన 5 వ సంపుటి మాత్రమే దొరికింది. రంగాచార్య గారి అనువాదాన్ని చివరి వరకూ చూసినప్పటికీ, దాన్ని 8 వ కాండతో వదిలేసి, విశ్వం గారి అనువాదాన్ని 11 వ, 12 వ కాండల్లో తీసుకున్నాను. ఈ వివరాలన్నీ మళ్ళీ తర్వాత కూడా చెపుతాను.

ఈ అధర్వ వేదంలో ఏం గొప్ప వుందో కొన్ని కవితలైనా చదివితే తెలుస్తుంది. వేద కవులు ఏ నాడో కష్టపడి కవిత్వాలు అల్లారు కాబట్టి, ఆ అల్లికలకి "కవితలు" అనే పేరు నేను పెట్టాను గానీ, అసలు వీటి పేర్లయితే "మంత్రాలు!" అధర్వన్ అనే ఆయన, మంత్రాలు వేసే మంత్రగాడు కాబట్టి, ఆయన కనిపెట్టిన మంత్రాలే కావచ్చు, ఈ వేద మంత్రాల్లో చాలా వరకు. మిగతా మంత్రాలు సృష్టించడానికి, మిగతా మాంత్రికులు వుండరా? - వుంటారు. "మంత్రాల గని", ఈ వేదం!

ఈ వేదంలో 2 లైన్ల కవితలూ, కొంత పెద్ద కవితలూ కూడా, వున్నాయి. ఈ వేదంలో చాప్టర్లకి, 'కాండము" (ఖండము) అనే కొత్త పేరు కనపడింది. కవితలు రాసిన ఒక్కో వేద కవి, తమ చాప్టర్లకి ఒక్కో రకం పేరు పెట్టుకున్నట్టున్నారు. "కాండం"లో సూక్తాలు వున్నాయి. రంగాచార్య తాత్పర్యాలు ఇచ్చిన సూక్తాల్లో కొన్నిటికి ప్రత్యేకమైన పేర్లు కూడా వున్నాయి; కొన్నిటికి పేర్లు లేవు. సూక్తాల్లో వుండే కవితలకు "మంత్రాలు" అనే పేరు స్పష్టంగా వుంది. ప్రతీ మంత్రం దగ్గిరా, ఆ మంత్రాన్ని ఏ యే సందర్భాల్లో వెయ్యవలిసి వుంటుందో ఆ వివరాలు ఇస్తూ, అక్కడ "వినియోగం" అని కూడా వుంటుంది. అంటే, ఆ మంత్రాన్ని ఫలానా సందర్భాల్లో వినియోగించాలని చెప్పిన భాగం అది. ఒక జబ్బు వస్తే, ఏ మంత్రాన్ని వినియోగించాలో, ధనం కావాలంటే ఏ మంత్రాన్నో, అలా చెప్పడం అది. ప్రతీ మంత్రమూ దేవతల్ని ప్రార్థించేదే. ప్రార్థనే, మంత్రం!

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Em+Cheppayi+Vedalu**

* * *